హరహర మహాదేవా శంభో శంకర!


సంతపేట ఆంజనేయస్వామి దేవాలయంలో శివలింగాన్ని అభిషేకిస్తున్న అర్చకులు


పాపాకాలనీ శివాలయంలో దీపాల అలంకరణలో కాశీనాథుడు


శివపార్వతుల విగ్రహాల వద్ద పూజల్లో దాత దుంపా చెంచిరెడ్డి, నాయకులు


యోగి వేమన రెడ్ల సత్రంలో అన్నదానం చేస్తున్న మారం వెంకారెడ్డి

- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి
- వేకువజాము నుంచే అభిషేకాలు, ప్రత్యేక పూజలు
- పంచాక్షరి నామంతో మార్మోగిన ఆలయాలు
- ఒంగోలు నగరంలో కిక్కిరిసిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

ఒంగోలు మెట్రో: సుఖాలను మాత్రమే పంచి గరళాన్ని తన కంఠాన ఉంచుకున్న త్రినేత్రుడు, నిర్గుణుడు, నిరాకారుడు, దుఃఖాన్ని పోగొట్టేవాడు, శాంతిని సుఖాలను ఇచ్చేవాడు, శుభస్వరూపుడు శివుడు. బుధవారం మహాశిరాత్రి సందర్భంగా ఒంగోలు నగరంలోని ఆలయాలు ఓం నమఃశివాయ స్మరణతో మార్మోగాయి. చిన్న పిల్లలు, యువత, వృద్ధులు కుటుంబ సభ్యులు మహాశివరాత్రిని సంతోషంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి భక్తుల జాగారం, ఉపవాసం, లింగోద్భవ అభిషేకాల్లో మహాశివుడు మారేడు దళాలతో విభూది రేఖలలో వెలిగిపోతూ భక్తులకు దివ్యదర్శన భాగ్యం కలిగించాడు. కొత్తపట్నం బస్టాండ్‌లోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా బిల్వార్చనలో తూర్పు కమ్మపాలెం, ఈమనిపాలెం, రంగుతోట, గాంధీ రోడ్డు ట్రంక్ రోడ్ ప్రాంతాల నుంచి భక్తులు విశేషంగా స్వామి అభిషేకంలో పాల్గొన్నారు. సంతపేట సాయిబాబా మందిరంలో వెలసిన కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉదయం తొమ్మిది గంటలకు రుద్ర యాగం, చండీయాగాలు, నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర స్వామి మూలవిరాట్‌కు సామూహికంగా అభిషేకాలు, రాత్రి లింగోద్భవ సమయాన మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించి, స్వామి మూల విరాట్‌కు భక్తులు స్వయంగా అభిషేకాలు చేసుకునే వీలు కల్పించారు.

ఆకట్టుకున్న ప్రత్యేక భజనలు..

స్థానిక భక్తమండలి ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక భజనలు ఏర్పాటు చేశారు. స్థానిక అంజయ్య రోడ్‌లోని పంచముఖేశ్వర శివాలయం, రంగారాయుడు చెరువు వద్ద ఉన్న అరుణాచలేశ్వర ఆలయం, బాలాజీరావు పేటలోని దుర్గా మల్లేశ్వర దేవస్థానంలో, గంటాపాలెంలోని పార్వతమ్మ దేవస్థానం, అద్దంకి బస్టాండ్ శివాలయంలో, మంగమూరు రోడ్డులోని హరిహర సుత అయ్యప్పస్వామి ఉపాలయంగా ఉన్న కాశీవిశ్వేశ్వరస్వామికి, మంగమూరు రోడ్డులోని జెడ్పీ కాలనీలు సత్య సాయిబాబా మందిరంలో మహేశ్వరుడికి, లాయర్‌పేట షిరిడి సాయిబాబా మందిరంలో వెలసియున్న మరకత శివలింగం, సమతానగర్ సాగర్ కాల్వ దగ్గర దుర్గా మల్లేశ్వరి దేవస్థానం, పాప కాలనీలోని శివాలయంలో శివలింగానికి విశేష అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. మహాదేవుని పూజిస్తూ శివరాత్రికి ఆయా ప్రాంతాలలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు ఉన్నతాధికారులు సైతం అభిషేకంలో పాల్గొని స్వామిని దర్శించి ఆశీస్సులు అందుకున్నారు. ఈసందర్భంగా దేవస్థానం నిర్వాహకులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలకకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో పోలీసులు శివాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.


కేశవస్వామిపేటలో కాశీవిశ్వేశ్వరస్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



సమతానగర్‌లో రుద్రాక్ష అలంకరణలో దుర్గామల్లేశ్వరస్వామి


చీమకుర్తి రూరల్: ప్రత్యేక అలంకరణలో మోక్ష రామలింగేశ్వరస్వామి


ఉప్పుగుండూరులో స్వామి వారి గ్రామోత్సవం


ఎస్ఎన్‌పాడులో అలంకరణలో గంగా పార్వతీ సమేత త్రిపురాంతకస్వామి


కొత్తపట్నంలో గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు


ఒంగోలులోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో అర్ధనారీశ్వరీ రంగవల్లి

శివనామస్మరణతో మార్మోగిన రామతీర్థం..

చీమకుర్తి రూరల్/నాగులుప్పలపాడు/సంతనూతలపాడు/మద్దిపాడు: రామతీర్థం పుణ్యక్షేత్రం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణతో మార్మోగింది. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని దక్షిణకాశీగా ప్రసిద్ధి పొందిన రామతీర్థ క్షేత్రంలో మోక్ష రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు జి వెంకటేశ్వర్లు, సూర్య ప్రకాశరావు పత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు, ఉదయం 5 గంటలకు విఘ్నేశ్వర పూజ, అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, అమ్మవారికి నవావరణ పూజాదులు సహస్ర నామార్చనలు నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలులు స్వీకరించారు.

✦ మద్దిపాడు మండలంలోని అన్ని శైవ క్షేత్రాల్లో శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునే లేచి స్నానాలు ఆచరించి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా మండలంలోని పలువురు భక్తులు రామతీర్థం, కోటప్పకొండ తిరునాళ్లకు తరలి వెళ్లారు.

✦ సంతనూతలపాడు మండలంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ఎస్ బుజ్జిబాబు శర్మ ఆధ్వర్యంలో శివుడికి అభిషేకాలు, పార్వతి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు సంతనూతలపాడు పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. ఎండోమెంట్ ఈవో ఎన్ నారాయణరెడ్డి తదితరులు వేడుకలను పర్యవేక్షించారు. సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి ఆలయంలో భక్తులకు మాజీ సర్పంచ్ శిఘాకొల్లి నరసింహస్వామి కుటుంబ సభ్యులు శివశంకర్‌రావు, వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీగా ప్రసాదాలు పంపిణీ చేశారు. శివాలయం అర్ధరాత్రి వేళలో త్రిపురాంతక స్వామి వారికి సుగంధ ద్రవ్యాలతో లింగోద్భవ పూజలు నిర్వహించారు. శివాలయం ముందు ఉన్న శివపార్వతుల విగ్రహాలకు సంతనూతలపాడుకు చెందిన వెల్లంపల్లి వెంకట సత్యనారాయణ కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీపీ దుంపా చెంచి రెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఉపసర్పంచ్ ఐవీ సుబ్బయ్య, సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు దుంపా ఎల్లమందా రెడ్డి, గ్రామ నాయకులు కుంచాల ఆంజనేయులు, అంకులు, తన్నీరు మోహన్రావు, డాక్టర్ శ్రీనివాస రావు, కరుకు సుబ్బారావు, ముద్రగడ బాబు, కుంచాల అంజయ్య, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పేర్నమిట్ట రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. అర్చకులు పి. రామచంద్రరావు, ఆధ్వర్యంలో స్వామి వార్లకు పూజలు నిర్వహించారు.

✦ నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు శివాలయంలో వేదపండితులు శిష్టా పాండురంగయ్య ఆధ్వర్యంలో శివపార్వతి కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మనబ్రోలు చెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈవో దామా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేదపండితుల సమక్షంలో శివపార్వతి కల్యాణం నిర్వహించారు. ఈసందర్భంగా మార్రెళ్ల గ్రామానికి చెందిన శివసాయి కోలాట బృందంచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. చదలవాడ లింగోద్భవ దేవస్థానంలో ఈవో దొంతా అనిల్ ఆధ్వర్యంలో వేదపండితులతో వైభవంగా శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.

అంగరంగ వైభవంగా మడనూరు తిరునాళ్ల..

కొత్తపట్నం: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే మడనూరు తిరునాళ్లకు భక్తులు పోటెత్తారు. మడనూరులో రామలింగేశ్వరస్వామి, కొత్తపట్నం నాగేశ్వర స్వామి, పాదర్తిలో భవన్నారాయణస్వామి ఆలయల్లో బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. మడనూరులో రామలింగేశ్వరస్వామి ఆలయంలో గంగాపర్వతవర్ధనీ అమ్మవారికి కుంకమార్చనలతో ప్రత్యేక పూజలు చేశారు. రామలింగేశ్వరస్వామిని ఏనుగు వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి జాగరం చేసి తెల్లవారు జామున కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కొత్తపట్నం నాగేశ్వరస్వామి ఆలయంలో పూజాకార్యక్రమాలు ఆలయాలు విద్యుత్ దీపాలతో ముస్తాబ్ చేశారు. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. శివాలయం నుంచి బస్టాండ్ సెంటర్ బీచ్ బజారు శివాలయం వరకు మేళతాళాలతో స్వామివార్లను ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎస్సై సుధాకర్ బాబు ఏర్పాట్లు చేశారు.


కొత్తపట్నం బస్టాండ్‌లో స్వామివారి అభిషేకాన్ని తిలకిస్తున్న భక్తులు


పాపాకాలనీలో శివ దర్శనానికి బారులు తీరిన భక్తులు


ఉప్పుగుండూరులో స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

అనంతయ్యకు నివాళులర్పించిన మేరుగు


అనంతయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాగార్జున

మద్దిపాడు: మండలంలోని నందిపాడు సొసైటీ మాజీ చైర్మన్ పూనాటి చిన్న అప్పయ్య తండ్రి అనంతయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున మధ్యాహ్నం బసవన్నపాలెం చేరుకొని అప్పయ్య మృతదేహానికి నివాళులర్పించారు. చిన్న అప్పయ్యను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ కార్యదర్శి వాకా కోటిరెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజవాడ రాము, శ్రీకాంత్, మండవ బాలచంద్రమౌళి, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలకు పండుగ సెలవా?

ఒంగోలు టౌన్: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని నగరంలోని కొప్పోలు ఎఫ్‌డీసీ గోడౌన్ వద్ద ఉన్న అర్బన్ ప్రాథమిక వైద్యశాల తలుపులు బుధవారం తెరవలేదు. నిజానికి ప్రభుత్వ వైద్యశాలలకు పండుగ సెలవులు ఉండవు. పండుగలు, ఇతరా సెలవు రోజుల్లో కనీసం ఒక సీనియర్ స్టాఫ్ నర్సు కానీ, ఇతరా నర్సింగ్ సిబ్బంది కాని తప్పనిసరిగా రోగులకు అందుబాటులో ఉండాలి. ఇందుకు భిన్నంగా రాజీవ్ గృహ కల్పలోని అర్బన్ వైద్య శాల పండుగ రోజున తలుపులు తెరవక పోవడంతో ఆసుపత్రికి సెలవు ఇచ్చినట్లు ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గత ఆదివారం కూడా ఈ ఆసుపత్రి తెరవలేదని స్థానికులు చెప్పడం గమనార్హం. జిల్లా కేంద్రంలోనే పరిస్థితి ఇలా వుంటే ఇక గ్రామీణ ప్రాంతాలలో ఎలా ఉందో ఊహించుకోవచ్చని ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు వైద్యశాల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శివరాత్రి వేడుకల్లో వైఎస్సార్ సీపీ నాయకులు


కేశవస్వామి పేటలో పూజలు నిర్వహించిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చుండూరు రవిబాబు


మడనూరులో పూజలు చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జి రవిబాబు, అంజిరెడ్డి

ఒంగోలు మెట్రో: శివరాత్రి సందర్భంగా ఒంగోలు కేశవస్వామిపేటలోని కాశీవిశ్వేశ్వర ఆలయంలో వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యే పూజలు చేశారు. ఆయన వెంట నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు, పార్టీ నగర అధ్యక్షుడు కటారి శంకర్‌రావు, నాయకులు ఉన్నారు.

మడనూరు (కొత్తపట్నం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని మడనూరులో రామలింగేశ్వరస్వామిని బుధవారం సాయంత్రం ఒంగోలు నియోజవర్గ సమన్వయ కర్త చండూరి రవిబాబు, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి పలువరు నాయుకులు దర్శనం చేసుకున్నారు. ఆలయంలో పురోహితుల చేత వేద మంత్రాలతో పూజలు చేయించుకున్నారు. ఆయన వెంట ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు బొట్ల సుబ్బారావు, మాజీ జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి, మడనూరు సర్పంచ్ గంగవరపు కోటేశ్వరరావు, జిల్లా ముస్లిం, మైనార్టీ అధ్యక్షుడు షేక్ మీరావలి, సామంతుల వీరారెడ్డి, బద్దేల ప్రమోద్‌రెడ్డి, వాయల రోశయ్య, బి.సుబ్బారావు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ స్వర్ణ సుబ్బారావు, సుదర్శ కోటేశ్వరరావు, షేక్ బాజీ, వాణిజ్య విభాగ అధ్యక్షుడు అప్పాల నాగరాజు, చేనేత విభాగ అధ్యక్షుడు అడిగోపుల రవి, శ్రీకాంత్, పల్లేకారి కొండయ్య, రవీంద్ర, వాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీరు రోడ్డు పాలు


ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి వృథాగా బయటకు వస్తున్న నీరు


కాలువను తలపిస్తున్న అద్దంకి బస్టాండ్ సెంటర్ రోడ్డు

- నగరపాలక సంస్థ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం
- ఓవర్ హెడ్ ట్యాంక్‌లో లీకులు
- ప్రజలకు అందకుండా సాగరు నీరు వృథా

ఒంగోలు సబర్బన్: అసలే వేసవి.. ఆపై నగరపాలక సంస్థ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం.. వెరసి సాగర్ జలాలు వృథా అయ్యాయి. ఒంగోలు నగర పాలక సంస్థ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం బట్టబయలైంది. విధులు నిర్వహించటంలో లెక్కలేని తనంతో పాటు ప్రజల అవసరాలను పట్టించుకోకపోవటం లాంటి పనులు చేయటం అధికారులకు పరిపాటిగా మారింది. నగర పాలక సంస్థలో ప్రజలకు ఇవ్వాల్సిన రక్షిత సాగర్ నీటిని రోడ్ల పాలు చేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈఘటనను తలుచుకొని నగర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకరు నీటిని ప్రజల అవసరాలకు ఉపయోగించకుండా వృధాగా రోడ్లలో వదిలేశారు. మంగళవారం అర్ధరాత్రి ఎవరికీ తెలియకుండా ట్యాంకరు నీటిని వృథాగా వదిలేశారు. వివరాల్లోకి వెళ్తే.. అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో మెప్మా కార్యాలయ ప్రాంగణంలో ఒంగోలు నగర పాలక సంస్థకు చెంది నగర ప్రజలకు రక్షిత నీటిని అందించేందుకు పెద్ద ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించారు. ట్యాంకు నిండా నీరు నింపిన తరువాత నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు ట్యాంకు నుంచి వాటర్ లీకు అవుతున్నట్లు గుర్తించారు. అంటే ట్యాంకు నిండిన తరువాత కానీ లీకు ఉన్నట్లు గుర్తించారంటే ఇంజినీరింగ్ అధికారుల పని తీరు ఏ విధంగా ఉందో అట్టే అర్థమవుతోంది. అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని రోడ్లన్నీ వరద కాలువలను తలపించాయి. పరిసర ప్రాంతాల్లోని షాపుల్లోకి కూడా వెళ్లాయి. ట్యాపుల ద్వారా ఆ నీటిని ప్రజలకు విడుదల చేసి తరువాత పనులు పూర్తి చేసుకుంటే సరిపోయేదని నగర ప్రజలు అంటున్నారు. అధికారులకు జలాలంటే లెక్కలేకుండా పోయిందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ఘనంగా వెంకటేశ్వరస్వామి జన్మనక్షత్ర వేడుకలు


అలంకరణలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి

సంతనూతలపాడు: వెంకటేశ్వరస్వామి జన్మనక్షత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడులోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో బుధవారం శ్రవణ నక్షత్రం వేడుకలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి వారికి ఆలయ అర్చకుడు పీ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ వేడుకలను పర్యవేక్షించారు. భక్తుల అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉభయ దాతలుగా ప్రసాదాలను పబ్బిశెట్టి ఆంజనేయులు, జి బద్రినారాయణ దంపతులు, మాజీ సర్పంచ్ శిఘాకొల్లి నరసింహస్వామి, శివశంకర్‌రావు, వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.